బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలి

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, ఆగస్టు 12: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సూచించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి సోమవారం తన చాంబర్‌లో ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 55 ఫిర్యాదులు రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చేయాలన్నారు. భూ సమస్యలను కోర్టుల్లోనే పరిష్కారం చూపాలని పోలీసులు తలదూర్చితే చర్యలు తప్పవని అన్నారు. బాధితుల తరుపున ఖచ్చితంగా ఉండి సమస్యలు పరిష్కారించాలని, వారికి అక్రమణదారుల నుంచి రక్షణ కల్పించాలన్నారు. ఎక్కువగా భార్యా భర్తల పంచాయతీలు, ఫైనాన్స్ కేసులపై ఫిర్యాదులు వచ్చాయి.

జూనియర్ డాక్టర్ దేశ్‌నాథ్ మృతిపై విచారణ జరుపాలి

ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

నీలగిరి, ఆగస్టు 12 : పశ్చిమ బెంగాల్ కోల్‌కత్తాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న మా మిత దేశ్‌నాథ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని జూనియర్ డాక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు డా.ఎస్‌కే అబ్దుల్ సమద్ డి మాండ్ చేశారు. దేశనాథ్ మృతి నిరసనగా జూడాల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా సోమవారం నల్లగొండ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు మెడికల్ కళాశాల నుండి క్లాక్‌టవర్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ గగన్ పెరుమాళ్ల, జూనియర్ డాక్టర్లుపాల్గొన్నారు.

ఐఎంఏ ఖండన

కలకత్తాలో దేశ్‌నాథ్ మృతి పట్ల ఐఎంఏ జిల్లా అధ్యక్షాకార్యదర్శులు డా.అనితారాణి, డా.రమేశ్, కోశాధికారి డా. ప్రవీణ్, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఏసీహెచ్‌పుల్లారావులు వేర్వేరు ప్రకటనల్లో ఖండించారు. డాక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణం

రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కల్యాణం నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 12 : స్థానిక పట్టణంలోని బజారు బండ నాయీ బ్రాహ్మణుల ఎల్లమ్మ ఆలయం వద్ద సోమవారం అమ్మవారి కల్యాణం నిర్వహించారు. ప్రజ్ఞాపురం వసంతకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపురం విజయసింహ, పుల్లయ్య, నాగయ్య, వీరయ్య, శేఖర్, భరత్, అచ్చాలు, సత్తయ్య, యాదయ్య, రాములు, నర్సింహ, సత్యనారాయణ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో దాచారం విద్యార్థుల ప్రతిభ

కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

మోత్కూరు, ఆగస్టు12 : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. ఈ నెల 9 నుంచి 11 తేదీల్లో హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో దాచారం గ్రామానికి చెందిన సీహెచ్ అభిరామ్, ఎల్ హర్షిత, సీహెచ్ చరణ్‌తేజ్, కటాస్ విభాగంలో బంగారు పతకం, బి. నిఖిల్, ఎం. మణిదీప్, సీహెచ్ రాజు, సీహెచ్ చరణ్ సిల్వర్ మెడల్, ఎం. కార్తీక్ కటాస్ విభాగంలో రజిత పతకాన్ని అందుకున్నట్లు కరాటే కోచ్ వేముల సైదులు తెలిపారు.

ఉరేసుకొని పోచంపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య

గుర్రంపోడ్, ఆగస్టు 12 : మండలంలోని పోచంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సోమవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన జాల ఎల్లమ్మ(40)ఇంట్లో ఎవ్వరూలేని సయమంలో ఉరేసుకొని ఆత్మహత్యాకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు హుటహుటినా నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందింది.ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఎల్లమ్మ 2006-11 సంవత్సరం వరకు సర్పంచ్‌గా పనిచేశారు. ఆమెకు భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆత్మహత్యపై ఎలాంటి పిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

యాదవ మహాసభ కార్యవర్గం ఎన్నిక

చౌటుప్పల్, ఆగస్టు 12 : అఖిల భారత యాదవ మహాసభ మండల కొత్త కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చినుకని మల్లేశ్ యాదవ్, ప్రధానకార్యదర్శులుగా గంగనబోయిన వెంకటేశ్ యాదవ్, మార్గం నర్సింహ యాదవ్, ఉపాధ్యక్షులుగా గజ్జి పాండు యాదవ్, ఈడ్లుల మస్తాన్ యాదవ్, ఎర్రసాని సతీశ్ యాదవ్, దేశబోయిన యాదయ్య యాదవ్, గుండెబోయిన ఇస్తారి యాదవ్, సత్యనారాయణ యాదవ్, కార్యదర్శులుగా ఎర్రగోని శ్రీనివాస్ యాదవ్, దంటిక శంకర్ యాదవ్, రేఖ పాపయ్య యాదవ్, మెండె మల్లేశ్ యాదవ్, పాక రమేశ్ యాదవ్, ఎర్రగోని బాలమల్లు యాదవ్, కోశాధికారిగా బక్కతట్ల యాదగిరి యాదవ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, చిలుకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు పాల్గొన్నారు.

స్నేహితుడికి పూర్వ విద్యార్థుల చేయూత

రాజాపేట, ఆగస్టు 12 : మండల కేంద్రానికి చెందిన మహ్మద్ రహిముద్దీన్ పేదరికంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో అతడి స్నేహితులు (1991-92 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు) సోమవారం రూ.25 వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన పూర్వ విద్యార్థి గొటే బాలరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బెజుగం నాగభూషణం, సకినాల లక్ష్మణ్, ఆడేపు పరమేశ్వర్, నంగునూరి కృష్ణ, పాండు, రంగాచారి, శ్రీరాములు, ఉపేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

వంకబయ్యన్న ఆలయ హుండీ చోరీ

రామన్నపేట, ఆగస్టు 12: మండలంలోని దుబ్బాక శివారులో గల వంకబయ్యన్న ఆలయ హుండీని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఆలయంలోకి ప్రవేశించిని దొంగలు హుండీని పగులగొట్టి అందులో ఉన్న రూ.10వేలను ఎత్తుకెళ్లారు. హుండీని పక్కనే ఉన్న పొలాల్లో పడేసి పోయారు. ఇదే ఆలయంలో రెండు నెలల క్రితం కూడా చోరీ జరిగింది.

వివాహిత ఆత్మహత్య

అడ్డగూడూరు, ఆగస్టు 12 : మండలంలోని కంచపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన కవిత(30) సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాషబోయిన కవిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందును తాగినట్లు ఆమె సోదరుడు కడారి సోమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు దరఖాస్తులు

మోత్కూరు, ఆగస్టు12 : ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో చేరేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలో చదువు మానేసిన వారు నేరుగా పదిలో చేరవచ్చని, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఇంటర్‌లో చేరేందుకు అర్హులని తెలిపారు. వివరాలకు అధ్యయన కేంద్రం అసిస్టెంట్ కో ఆర్డినేటర్ బత్తిని రామకృష్ణ, సెల్ 9848339844ను సంప్రదించాలని సూచించారు.

ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

ప్రజావాణిలో ఫిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ, ఆగస్టు 12 : ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడే పరిష్కరించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి అదికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు బదలాయించి మాట్లాడారు. గ్రామీణ, మండల స్థాయిలో పరిష్కారం కానివి మాత్రమే జిల్లా కేంద్రంలోకి ఫిర్యాదుల రూపంలో వస్తున్నందున వాటిపై దృష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అయితే వచ్చిన ఫిర్యాదుల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు పెన్షన్‌కు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పూర్ణ చంద్ర, శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి : త్వరలో జరుగనున్న వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మెయిన్ రోడ్లపై అడ్డంగా మండపాలు నిర్వహణతో, సీసీ రోడ్లు ధ్వంసం చేయకుండా చూడాలని, 108కు అడ్డుగా మండపాలు ఉండకూడదని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ టీజీ లింగం సోమవారం కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినాయక చందాలతో పేద విద్యార్థులకు పుస్తకాలు ఇప్పించాలని పేర్కొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వినతి

దేవరకొండరూరల్ : పెండింగ్‌లో ఉన్న సర్పంచుల వేతనాలను చెల్లించాలని ఎంపీడీఓ నీలిమాకు సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు శ్రీను నాయక్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల క్రితం గ్రామపంచాయతీల్లో చేసిన పనులకు ఎంబీ రికార్డులు ఉన్నాయి. వాటిని పరిశీలించి, జీపీ నిధులు వెంటనే తీసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈవిషయమై ఎంపిడివో స్పందిస్తూ సంబంధిత అధికారులకు విషయాన్ని అందిస్తానని తెల్పినట్లు శ్రీనునాయక్ తెలిపారు.

చిట్యాలలో 4 దరఖాస్తులు

చిట్యాల :మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 4 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి తెలిపారు. రెవెన్యూకు సంబంధించి 1, మండలానికి సంబంధించి 1, విద్యుత్ శాఖకు సంబంధించి 1, పురపాలక సంఘానికి సంబంధించి 1 దరఖాస్తు వచ్చినట్లు ఆమె వివరించారు.

వెంకన్నకు భారత్ సేవారత్న అవార్డు

సేవారత్న అవార్డు అందుకుంటున్న వెంకన్న

మిర్యాలగూడటౌన్, ఆగస్టు12 : వేములపల్లి మండలం మంగాపురం గ్రామానికి చెందిన పొన్నెబోయిన వెంటకన్నకు 2024 సంవత్సరానికి భారత్ సేవారత్న ఆవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. డిప్లొమా ఆప్తాలమిక్ అసిస్టెంట్ (డీఏఓ) అయిన వెంకన్న భార్య మంజులతో కలిసి 2004లో వెంకటేశ్వర అంధత్వ నివారణ సొసైటీ స్థాపించి గ్రామాల్లో పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటిచూపును ప్రసాదించినందుకు అవార్డుకు ఎంపికచేసినట్లు తెలిపారు. అవార్డు పట్ల ప్రముఖులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు.

ఆర్మీ జవాన్ మహేశ్ జ్ఞాపకార్థం నోట్‌బుక్స్ పంపిణీ

అనుముల మండలం మధారిగూడెంలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

హాలియా, ఆగస్టు 12 : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆరేటీ మహేశ్ జ్ఞాపకార్థం అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధారిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నోట్ బుక్స్, కంపాక్స్ అందజేశారు. కార్యక్రమంలో పేరూరు దేవస్థాన కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, హెచ్ఎం వీరాసింగ్, మాజీ సర్పంచ్ సైదులు, రావుల వెంకటేశ్వర్లు, పోశం శ్రీనివాస్, నజీర్ పాషా, కట్టా మనోహర్, చెన్ను నర్సింహారెడ్డి, కట్టా మధు, జాని, శ్రీను, జహీర్, వెంకన్న ఉన్నారు.

లారీని ఢీకొట్టిన కారు... వ్యక్తి మృతి

దామరచర్ల, ఆగస్టు 12: కారు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. వాడపల్లి ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌కు చెందిన ఆదిపూడి శ్రీనాథ్(40) రెండు రోజులు సెలవులు రావడంతో గుంటూరులో తన అత్తగారింటికి వెళ్లి థార్ వాహనంలో తిరిగి వెళ్తున్నాడు. వీరభద్రాపురం గ్రామం ఎస్సార్ పెట్రోల్ బంకు వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధానరహదారిపై అదుపు తప్పి కారు డివైడర్ దాటి హైదరాబాద్ నుంచి గుంటూరు వైపుగా వెళ్తున్న లారీని ఢీకొట్టింది. కారు డ్రైవింగ్ చేస్తున్న శ్రీనాథ్ తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. వాడపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మిర్యాలగూడ ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి భార్య సింధు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

రూ.2లక్షల కంటే ఎక్కువ లోన్ ఉంటే రుణం చెల్లించాలి: ఏడీఏ

ఎంపీడీఓ కార్యాలయంలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ నామణి.

మిర్యాలగూడ, ఆగస్టు 12: రుణ మాఫీ పథకంలో భాగంగా బ్యాంక్‌లో రూ.2లక్షల కంటే ఎక్కువగా ఉన్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించి రూ.2లక్షల రుణమాఫీ పొందాలని ఏడీఏ పోరెడ్డి నాగమణి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఇప్పటివరకు ప్రభుత్వం కుటుంబానికి రూ.1.50 లక్షలు రైతులకు మాఫీ జరిగిందని, మూడో విడోత రుణ మాఫీ కింద రూ.2లక్షలు వరకు రైతులు లబ్ధి పొందడానికి రూ.2లక్షలు మినహాయించి మిగిలిన డబ్బులను వడ్డీతో సహా సంబంధిత బ్యాంకులో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఓ సరిత, ఏఈఓలు పాల్గొన్నారు.

పవన్ మోటార్స్ అధినేత చంద్రవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పవన్ మోటార్స్‌లో కేక్ కట్ చేస్తున్న ఉద్యోగులు

నల్లగొండ రూరల్, ఆగస్టు 12 : పవన్ మోటార్స్ అధినేత కోమటిరెడ్డి చంద్ర పవన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నల్లగొండ శివారులోని చర్ల పల్లిలోని పవన్ మోటార్స్‌లో సోమవారం ఉద్యోగులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మోటార్స్ బిజినెస్ హెడ్ రవిరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పాటు చంద్ర పవన్‌రెడ్డి ఎంతో మందికి తోడ్పాటును అందించడని అన్నారు. తన కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకుంటూ అనేక మందికి సహాయ సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కట్టంగూర్, ఆగస్టు 12 : పామనుగుండ్ల సబ్ స్టేషన్ పరిధిలోని అయిటిపాముల, ఇస్మాయి ల్‌పల్లి, పిట్టంపల్లి, భాస్కర్లబాయి గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఆర్ఎన్‌జే కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం12 గంట ల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారులు సహకరించాలని కోరారు.

పొలంలోగుర్తు తెలియని యువ కుడి మృతదేహం

మాల్, ఆగస్టు 12 : చింతపల్లి మండలం ప్రశాంతిపురం తండాలోని పొలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది.ఎస్ఐ బి.యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతిపురం తండాలోని సాగర్-హైదరాబాద్ రోడ్డు పక్కన ఉన్న కేతావత్ చంద్రు వ్యవసాయ పొలంలో మృతి చెందిన యువకుడు సుమారు (30)ఏండ్ల లోపు ఉంటాయని పోలీసులు తెలిపారు.. పొలం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. యువ కుడిని గుర్తు పట్టిన వారు సీఐ నాంపల్లి, ఎస్ఐ చింతపల్లి నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.8712670230,8712670156.

'విద్యార్థులు క్రీడల్లో రాణించాలి'

నార్కట్‌పల్లి, ఆగస్టు 12: విద్యార్థులు చదువులతో పాటు క్రీడలల్లో రాణించాలని పీఆర్టీయూటీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ మదనయ్య అన్నారు. మండలంలోని అక్కెనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అయ్యపు రెడ్డి, హెచ్ఎం వెంకటేశం, విజయ్‌కుమార్, విష్ణుమూర్తి, సత్యం, ఇమామ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

దేవరకొండరూరల్ : మండలంలోని రత్య తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జాంకీ ఆదివారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ సోమవారం జాంకీ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరా మర్శించారు. ఈ సందర్భ ఆయన మాట్లాడుతూ జాంకీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట రమేశ్, బాలు, గోపి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, ఆగస్టు 12 : మండలకేంద్రానికి చెందిన దాచేపల్లి రవీందర్ తల్లి అనారోగ్యం మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట మేకల రాజిరెడ్డి, పసునూరి శ్రీను, దుబ్బాక శ్రీధర్, మహేశ్, దేవేందర్ ఉన్నారు.

బీజేవైఎం మండలాధ్యక్షుడిగా నాగరాజు

కట్టంగూర్, ఆగస్టు 12 :భారతీయ జనతా యువ మోర్చా మండలాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బత్తిని నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం బీజేపీ మండలాధ్యక్షుడు పబ్బు వెం కన్న నాగరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారీ నియామక పత్రం అందజేశారు.

విరాళాల సేకరణ

నిడమనూరు, ఆగస్టు 12: వయనాడ్ వరద బాధితుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిడమనూరులో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మండల ప్రజల నుంచి సేకరించిన 13,786 విరాళాలను ఆయన సీపీఎం జిల్లా కమిటీ పంపించారు. కార్యక్రమంలో నాయకులు కొండేటి శ్రీను, కందుకూరి కోటేశ్ కత్తి లింగారెడ్డి, కోమండ్ల గురువ య్య, బాలనారాయణ తదితరులున్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, ఆగస్టు 12: రైలు కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం మిర్యాలగూడ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం భాగ్యగోపసముద్రం తండాకు చెందిన రమావత్ పాండ్యా(65) సోమవారం రైల్వే స్టేషన్ సమీపంలో మేకలు తోలుకెళ్లాడు. రైల్వే ట్రాక్‌పైకి మేకలు వెళ్లడంతో వాటిని పక్కకు తప్పించేందుకు ట్రాక్ పైకి వెళ్లాడు. పాండ్యాకు చెవుడు కూడా ఉండడంతో రైలు వస్తున్న విషయాన్ని గమనించకపోవడంతో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరి యా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం త రలించినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

'ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 12 : చదువు మధ్యలో మానివేసిన వారి కోసం ఓపెన్ టెన్త్ , ఓపెన్ ఇంటర్ దూర విద్య అడ్మిషన్లు ప్రారంభమైన్నట్లు పీఏ జడ్పీహెచ్ఎస్ కో-ఆర్డినేటర్లు వెంకటయ్య, జీవన్‌కుమార్ సోమవార ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణపత్రం పాస్ ఫొటోలతో సంప్రదించాలని సూచించారు.

అన్ని వార్డులకు నీరందించడమే లక్ష్యం : ఎమ్మెల్యే

నకిరేకల్ : ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఆగస్టు 12 : అమృత్ పథకం ద్వారా పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు నీరు అందించడమే లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో అటల్ మిషన్ ఫర్ రిజువేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్(అమృత్) పథకం ద్వారా నూతనంగా నిర్మించనున్న ట్యాంకు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం విస్తరిస్తున్న తరుణంలో 3వ ట్యాంకు నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరైయినట్లు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, ఏఈ గౌతమ్ రాజ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణీ కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ లింగాల వెంకన్న, మాజీ సర్పంచి పన్నాల రాఘవరెడ్డి, కౌన్సిలర్లు, చామల శ్రీనివాస్ ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కట్టంగూర్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 61 మందికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణ, రెడ్డిపల్లి సాగర్, మిట్టపల్లి శివశంకర్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్య రహిత జిల్లాగా మార్చాలి

● ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్

నల్లగొండ ర్యాలీలో పాల్గొన్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు

నల్లగొండ, ఆగస్టు 12: నల్లగొండను మాదక ద్రవ్యరహిత జిల్లాగా మార్చాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్ పిలుపునిచ్చారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యం లో సోమవారం ఎన్‌జీ కళాశాల నుంచి క్లాక్‌టవర్ వరకు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఆవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మాదక ద్రవ్యాల వల్ల నేడు యువత తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాలను తీసుకోమని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ చాణక్య, కిషన్, ఇన్‌స్పెక్టర్లు రాకేశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

● హాలియా :హాలియాలో ఎక్సైజ్ అండ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ జనార్దన్, ఎక్సైజ్ సీఐ కల్పన మాట్లాడుతూ యువతే మన దేశానికి భవిత అన్నారు. కార్యక్రమంలో హాలియా ఎస్ఐలు సతీశ్‌రెడ్డి, సంపత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

● నాంపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో మండలకేంద్రంలో పోలీస్,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ శోభన్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

● నల్లగొండ సిటీ :కనగల్ మండలం చర్లగౌరారం జడ్పీ ఉన్నత పాఠశాల కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి ఆధ్వర్యంలోవిద్యార్థుల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ